కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : శుక్రవారం 23 ఆగస్టు 2024

సంపుటి: 14, సంచిక: 140, పేజీలు 7, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

ఏపీ గ్రూప్-1 మెయిన్స్ వాయిదా

అమరావతి ఆగస్ట్ 22 (నిఘా న్యూస్) ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు వాయిదా పడ్డాయి. గత కొంత కాలంగా అభ్యర్థులు మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో గ్రూప్ 1 పరీక్షలు వాయిదా పడినట్లు తెలుస్తుంది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 2 నుంచి 9 వరకు పరీక్షలు జరగాల్సి ఉంది. పరీక్ష సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థులు ఆందోళనలు ఎక్కువయ్యాయి. ఏపీపీఎస్సీ గ్రూప్ 2, గ్రూప్ 1 పరీక్షలకు మధ్య మూడు వారాలే వ్యత్యాసం ఉండటం మరో కారణం. ఈ క్రమంలో అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు వాయిదా వేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ ..మిగతా 2లో

ఎయిమ్స్‌కు కవిత తరలింపు

2

హసీనాను అప్పగించండి

ఇప్పటి వరకు 31 కేసులు నమోదు..

ఇందులో 26 హత్య అభియోగాలు

కిడ్నాప్‌కు సంబంధించిన మరో కేసు నమోదు

భారత్‌ను కోరిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ

న్యూఢిల్లీ ఆగస్ట్ 22 (నిఘా న్యూస్) షేక్ హసీనా ప్రస్తుతం భారత దేశంలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అయితే హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత్‌ను కోరింది. హసీనాపై బంగ్లాలో హత్యా అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయని తెలిపింది. ఈ క్రమంలోనే ఆమెను తమ దేశానికి అప్పగించాలని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత్ ను డిమాండ్ చేసింది. షేక్ హసీనాకు పొరుగు దేశం ఆశ్రయం కల్పించడం విచారకరం. ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. హసీనాను న్యాయబద్ధంగా బంగ్లాదేశ్‌కు అప్పగించండి. పలు కేసుల్లో ఆమెను విచారించేందుకు మా దేశ ప్రజలు, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఆమెను విచారణ ఎదుర్కోనివ్వండి అని బీఎన్‌పీ పార్టీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లాం పేర్కొన్నారు. విద్యార్థులు చేపట్టిన రిజర్వేషన్ల ఆందోళనలో బంగ్లాదేశ్ అట్టుడికి పోయింది. ఈ అల్లర్లలో వందల మంది ప్రాణాలు ..మిగతా 2లో

దేశాన్ని దోచుకు తింటున్న ఆ... నలుగురు గుజరాతీలు

నాడు దేశాన్ని కాపాడేందుకు గుజరాత్ నుండి మహాత్మా గాంధీ సర్దార్ వల్లభాయ్ పటేల్ రాగా..

నేడు దోచుకునేందుకు మోడీ, అమిత్ షా బయలు దేరారు



రుణమాఫీపై ఆ సన్నాసులను నమ్ముకుంటే ఆగమైతారు

- అర్హత గల ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరుగుతుంది
- రుణమాఫీ కాని వారు కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను సందర్శించండి
- దేశ ప్రజలపై 183 లక్షల కోట్ల అప్పుల భారం
- 16 మంది ప్రధానుల అప్పుల కంటే రెండింతలు చేసిన మోడీ
- బీజేపీ దోపిడీపై కేసీఆర్ మౌనంలోని మర్మమేంది
- సెబీ చైర్‌పర్సన్ అక్రమాలపై విచారణ జరపాలి
- ఈడీ కార్యాలయం ముందు ధర్నాలో సీఎం రేవంత్

ఆదాని ఆస్తులపై జేపీసీతో విచారణ జరిపించాలని విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగస్ట్ 23 (నిఘా న్యూస్) అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయట పెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ది చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సీఎం పాల్గొని మాట్లాడారు. 'దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులున్నాయి. 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే నరేంద్ర మోదీ రెండిరతలు ఎక్కువ చేశారు. మోదీ తన పరివారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ చెరబట్టారు. సెబీ ఛైర్‌పర్సన్ అక్రమాలపై విచారణ జరపాలి. వర్సిటీలు, ప్రాజెక్టులను మొదలు పెట్టిన దార్శనిక ప్రధాని నెహ్రూ. ఇందిరా గాంధీ భూసంస్కరణలు ప్రవేశపెట్టి బలహీనవర్గాలకు భూములు పంచారు. రాజీవ్ గాంధీ తెచ్చిన సాంకేతిక విప్లవం వల్లే ఐటీ అభివృద్ధి సాధ్యమైంది. ఇప్పుడు రాష్ట్రంలో ..మిగతా 2లో

అచ్యుతాపురం ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ

బాధితులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం అండగా ఉంటుంది

బాధితులకు భరోసా కల్పించిన ముఖ్యమంత్రి

ఫార్మా కంపెనీని పరిశీలించిన సీఎం చంద్రబాబు

అనకాపల్లి ఆగస్ట్ 22(నిఘా న్యూస్) అచ్యుతాపురం సెజ్ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడిరచారు. ప్రమాదం చోటుచేసుకున్న ఫార్మా కంపెనీని పరిశీలించిన అనంతరం ఆయన విరీడియాతో మాట్లాడారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.కోటి, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50లక్షలు, గాయపడిన వారికి రూ.25లక్షలు ఆర్థిక సాయం ప్రకటించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. 'పరిశ్రమల్లో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. కానీ, ..మిగతా 2లో

అచ్యుతాపురం మృతులకు... కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా

2

కేంద్ర సాయంగా ఒక్కో కుటుంబానికి రెండు లక్షలు

గాయపడిన వారికి రూ.50 వేల నష్టపరిహారం

క్షతగాత్రులకు కూడా పరిహారం ప్రకటిస్తామని హామీ

అచ్యుతాపురం ఘటనపై వైసీపీ విమర్శలు

పనికిరాని 40 ఏళ్ల చంద్రబాబు రాజకీయ అనుభవం

అచ్యుతాపురం ఆగస్ట్ 22(నిఘా న్యూస్) అచ్యుతాపురం ఘటనపై వైసీపీ ఘాటుగా రియాక్ట్ అయింది. ప్రమాదం గురించి కనీసం సమాచారాన్ని కూడా తీసుకోలేని అలసత్వంతో టీడీపీ ప్రభుత్వం ఉన్నదని విమర్శించింది. ఇది పాలనలో చంద్రబాబు నాయుడి బేలాతనానికి నిదర్శనం అని 45 ఏళ్ల ..మిగతా 2లో



2

గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్

మొత్తం 783 గ్రూప్-2 పోస్టులకు 5.51లక్షల మంది దరఖాస్తు

డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షల నిర్వహణ

యుద్ధ క్షేత్రంలో పేదలే సమిధలు

దేశాల మధ్య యుద్ధంతో మానవాళికి ముప్పు

శాంతి స్థిరత్వం పునరుద్ధరణకు భారత్ మద్దతు

సమస్యల పరిష్కారానికి సంప్రదింపులే సరైన మార్గం

పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీలో ప్రధాని మోడీ

పశ్చిమాసియాలో సంక్షోభాలు ఆందోళనకరం



పోలాండ్/వార్సా ఆగస్ట్ 22 (నిఘా న్యూస్): ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యుద్ధ క్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన, చర్చలు సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత విరీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడిరచారు. ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం ..మిగతా 2లో

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్

ఆందోళనలు

రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరుబాట

రైతు రుణమాఫీ జరగకపోతే రేవంత్ లాగులో తొండలు వదులుతాం

చేవెళ్లలో ధర్నాలో పాల్గొన్న కేటీఆర్

హైదరాబాద్,ఆగస్ట్ 23(నిఘా న్యూస్) రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాటపట్టింది. రేవంత్ సర్కార్ మెడలు వంచి ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజక వర్గాల్లో ధర్నా చేపట్టింది. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కదంతొక్కారు. అన్ని మండల కేంద్రాల్లో రైతుల కలిసి పార్టీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. కొన్ని చోట్ల పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ.. నిరసన కొనసాగిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ ..మిగతా 2లో

పంచాయతీల్లో పనుల కోసం...

4500 కోట్ల నిధులు మంజూరు

13,326 పంచాయతీల్లో గ్రామ సభలు ఏయే పనులు చేపట్టాలనేది గ్రామసభలో తీర్మానం

డిప్యూటీ సీఎం పవన్

మంగళగిరి ఆగస్ట్ 22(నిఘా న్యూస్) పంచాయతీల్లో మలిదశ విప్లవం ఉంటుందని జనసేన చీఫ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ రోజు మా చిత్తశుద్ధి ఏంటో చూపించామని, దాని కొనసాగింపుగా గ్రామస్వరాజ్యం దిశగా ..మిగతా 2లో

సెబీ చైర్మన్ రాజీనామా చేయాలి

నల్లధనం తేలేని మోడీ

దోస్తుల ఆస్తులను పెంచాడు

గన్‌పార్క్ నుంచి ఈడీ ఆఫీస్ వరకు ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నేతలు

2

దేశాన్ని దోచుకు తింటున్న ఆ... నలుగురు గుజరాతీలు

మొదటి పేజీ తరువాయి...

ప్రజా ప్రభుత్వం ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ మా ప్రయారిటీ అని నెహ్రూ పరిపాలన సాగించారని, బ్యాంకులను రైతుల కోసం ఇందిరా గాంధీ జాతీయం చేశారని అన్నారు. పేదలకు భూములు ఇచ్చి ఇందిరాగాంధీ ఆత్మగౌరవం పెంచారని, సాంకేతిక రంగాన్ని పెంచి పోషించారు. రాజీవ్ గాంధీ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సాంకేతిక విప్లవం తెచ్చారు. రాజీవ్ గాంధీ అని, పీవీ లాంటి ప్రధానులు దేశం కోసం ప్రణాళికలు రచించి దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. స్వాతంత్ర పోరాటం కోసం గుజరాత్ నుండి గాంధీ, వల్లభాయ్ పటేల్ బయలుదేరారని, అదే గుజరాత్ నుండి, మోడీ అమిత్ షా లు బయలు దేరారని, ఆ ఇద్దరినీ చూస్తే దేశం గర్విస్తుంది ఈ ఇద్దరు దేశం సంపద లూటీ చేస్తున్నారన్నారు. అంతేకాకుండా,బీఆర్ఎస్ సన్నాసులు ఈ విషయంలో బీజేపీనీ ఎందుకు నిలదీయడం లేదన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందో మలినం అవుతుందో వాళ్ళ ఇష్టం. కేసీఆర్ ఎందుకు బీజేపీ దోపిడీ విరీద ఎందుకు స్పందించడం లేదు. ట్విట్టర్ టిల్లు ఎందుకు మాట్లాడరు. బీజేపీకి అనుకూలం కాబట్టే ఆయన స్పందించరు. జేసీసీ విషయంలో బీఆర్ఎస్ విధానం ఏంటి. అమిత్ షా, మోడీని మెప్పించడానికి రాజీవ్ గాంధీ విగ్రహం తీసేస్త అంటున్నారు. ఎయిర్ పోర్ట్ కి రాజీవ్ గాంధీ పేరు మారుస్తాం అంటున్నారు. చెయ్ వేసి చూడు వీపు పగలకొట్టక పోతే పేరు మార్చుకుంట. తెలంగాణకి తల్లి సోనియా గాంధీ. సచివాలయం బయట కాదు, లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం. పదేళ్లు ఈ సన్నాసులు ఎందుకు పెట్టలేదు తెలంగాణ తల్లి విగ్రహం. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోందని మండిపడ్డారు. ఏ రైతుకు మాఫీ కాకున్నా, కలక్టర్ కార్యాలయంలో కౌంటర్ పెట్టిన. 18 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాం. కేటీఆర్ తప్పుడు మాటలు మానుకో మాది ప్రజా పాలన రైతులకు.ప్రజలకు అందుబాటులో ఉన్నాం. రోజూ మేము 18 గంటలు ప్రజల మధ్యనే ఉంటున్నాం. ధర్నా చేయాల్సిన అవసరం ఏముంది. ప్రజల్ని పట్టించుకోకుండా ఉన్నారు విరీరు. కాకుల లెక్క, గద్దల లెక్క పిక్కుతిన్నది వీళ్లే కదా. కేటీఆర్, హరీష్ లాంటి సన్నాసులు కదా మిమ్మల్ని దోచుకుంది. వాళ్ళు మిమ్మల్ని మోసం చేయడానికి వస్తున్నారు. పదేళ్లలో విరీరు ఎంత మాఫీ చేశారు. మేము ఎంత చేశామో చర్చకు సిద్ధం. నెక్టు మా జగ్గన్న నే చూసుకుంటారు. సోషల్ విరీడియా నీ నమ్ముకున్న మోడీ ఏమయ్యారు. విరీరు అంతే ఐతరు 400 గెలుస్త అని మోడీ ప్రచారం చేసుకున్నారు. ఏమైంది. వచ్చే ఎన్నికల్లో 39 లో 9 కూడా రావు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇకపోతే రూ.2 లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సన్నాసుల మాటలు నమ్ముకొని రైతులు ఆగం కావద్దని సూచించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకి న్యాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొందరికి మాత్రమే రుణాలు మాఫీ జరగలేదని, త్వరలోనే పూర్తిగా రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు. ఏ ఒక్కరికి రుణం మాఫీ కాకపోయినా ఇక్కడ తాము ఉన్నామన్న విషయాన్ని మర్చిపోవద్దని కోరారు. ఏ రైతుకి రుణమాఫీ రాకపోయినా మేం ఉన్నాం. కలెక్టర్ ఆఫీసుల్లో కుర్చీ వేసి ఆఫీసర్లను కూర్చోబెట్టాం. రైతు విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారు. రైతులకు రోడ్డెక్కాల్సిన బాధ ఏమొచ్చింది సన్నాసులను నమ్ముకొని ఆగం కావద్దు. రైతుల సమస్యలు వినసప్పుడు ధర్నాలు చేయాలి. విరీ సమస్యలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తొందర పడొద్దని కర్షక సోదరులను కోరుతున్నాం. రైతుల సమస్యను ప్రభుత్వం వింటుంది. పదేళ్లు దోచుకున్న వాళ్లను, ఆరునెలల కింద బొంద పెట్టిన వారిని మళ్ళీ గ్రామాల్లోకి ఎందుకు రానిస్తున్నారు. రుణమాఫీ హావిరీ అమలు చేయడంతో హరీశ్ తన పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందని ఇవాళ కొత్త డ్రామా మొదలు పెట్టారని మండిపడ్డపడ్డారు. డ్రామాలో భాగంగానే దేవాలయాల వద్ద నిరసనలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు సోషల్ విరీడియాలో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. వారిపట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. రుణమాఫీ చేయడంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవట్లేదు. దీంతో అబద్ధాలకు తెరతీశారు. కేటీరామారావు రుణమాఫీ విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. వారు రూ.లక్ష రుణం మాఫీ చేయడానికే ఆపసోపాలు పడ్డారు. అప్పటికీ అందరికీ పూర్తి చేయలేదు. కానీ మేం ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణాలను మాఫీ చేశాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

యుద్ధ క్షేత్రంలో పేదలే సమిధలు

మొదటి పేజీ తరువాయి...

మిత్ర దేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని ఇరుదేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్స్‌లరీ'లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. 'భారత్–పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్స్‌లరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 ఏళ్ల అనంతరం భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపు నిస్తుందని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాని టాస్క్ స్పందిస్తూ చివరకు, 45ఏళ్ల అనంతరం భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉందని ఎక్స్‌లో పోస్టు చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోదీ భేటీ కానున్నారు. ప్రధాని మోదీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఇండో–పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.

హసీనాను అప్పగించండి

మొదటి పేజీ తరువాయి...

కోల్పోగా అనేక మంది గాయాల పాలయ్యారు. ఈ నేపథ్యం లోనే మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించారు. వారి కుటుంబ సభ్యుల మరణాలకు హసీనా కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెపై, ఆమె అనుచరులపై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. హసీనాపై ఇప్పటి వరకు 31 కేసు నమోదయ్యాయి. ఇందులో 26 హత్య అభియోగాలు కూడా ఉన్నాయి. మారణహోమానికి కారకులయ్యారనే ఆరోపణలపై నాలుగు కేసులు నమోదయ్యాయి. కిడ్నాప్‌కు సంబంధించిన మరో కేసు కూడా ఆమెపై నమోద్కైంది. బంగ్లాదేశ్ అల్లర్ల కారణంగా ప్రధాని పదవి నుంచి దిగిపోయిన హసీనా కుటుంబ సభ్యులు, ఆమె కుమారుడు సాజీత్ వాజెద్, కుమార్తె సైమా వాజెద్ సోదరి షేక్ రెహానాను హత్య కేసుల్లో నిందితులుగా చేర్చారు. హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాట్కైంది. ఈ నేపథ్యంలోనే ఆ దేశ నేషనలిస్ట్ పార్టీ, హసీనాను తమ దేవానికి అప్పగించాలని డిమాండ్ చేసింది.

ఎయిమ్స్‌కు కవిత తరలింపు

న్యూఢిల్లి ఆగస్ట్ 22 (నిఘా న్యూస్) బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి అస్వస్థతకు గురయ్యారు. గైనిక్ సమస్యతోపాటు వైరల్ జ్వరంతో బాధపడుతున్నారు. ఈ మేరకు జైలు డాక్టర్ల సిఫార్సు మేరకు వైద్య పరీక్షల నిమ్మిత్తం ఎమ్మెల్సీ కవితను తీహార్ జైలు అధికారులు ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రికి చేరుకున్న వెంటనే ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం కవిత ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని జైలు అధికారులు తెలిపారు. కాగా, కవిత గత కొంతకాలంగా గైనిక్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఇటీవల జూల్కై 16న కూడా అస్వస్థతకు గురైంది. ప్రస్తుతం కవిత తీవ్ర జ్వరం, నీరసంతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. మళ్లీ అనారోగ్యం బారిన పడడంతో పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవిత గత ఐదు నెలలుగా జైలులోనే ఉన్నారు. అనారోగ్యం కారణంగా ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు ఆగస్టు 27కు వాయిదా వేసింది. అయితే బెయిల్ పిటిషన్‌పై ఈడీ కౌంటర్ దాఖలు చేయక పోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

అచ్యుతాపురం ఘటనపై వైసీపీ విమర్శలు

మొదటి పేజీ తరువాయి...

అనుభవంలో కనిపించిన డొల్లతనం అని ఫైర్ అయింది. అచ్యుతాపురం అగ్నిప్రమాదంపై ప్రభుత్వం అలసత్వానికి నిదర్శనమని మండిపడిరది. ఘటన జరిగిన సుమారు 5 గంటల తర్వాత సచివాలయంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రెస్ మీట్ పెట్టారని వివరించింది. ముగ్గురు మాత్రమే చనిపోయారని, 25 మందికి మాత్రమే గాయాలు అయ్యాయని ఘటనను చిన్నదిగా చూపించే ప్రయత్నం చేశారని ఆరోపించింది. వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నదనే క్లారిటీ లేని కామెంట్ చేశారని వివరించింది. ఆ స్థాయిలో ప్రమాదం జరిగినా ప్రభుత్వానికి సమాచారం లేకపోవడం దారుణం అని ట్వీట్ చేసింది. అదే ప్రెస్ మీట్‌లో జగన్ ప్రభుత్వంపై పనికిమాలిన ఆరోపణలు చేయడం మరీ దారుణమని మండిపడిరది. 30 కిలోమీటర్ల దూరంలోని విశాఖకు కాకుండా అనకాపల్లిలోని ఆస్పత్రికి బాధితులను తరలించడం. క్రైసిస్ మేనేజ్‌మెంట్‌లోని డొల్లతనాన్ని వెల్లడిస్తున్నదని వైసీపీ ఫైర్ అయింది. తమను విశాఖపట్నం తీసుకెళ్లాలని బాధితులు వేడుకున్నారని, అనకాపల్లిలో ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపించారని బాధితులు అధికారుల ముందు గగ్గోలు పెడుతున్నారని పేర్కొంది.

అచ్యుతాపురం ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ

మొదటి పేజీ తరువాయి...

ఇక్కడ నిబంధనల మేరకు ఎస్‌వోపీ అనుసరించలేదని తెలుస్తోంది. పరిశ్రమల్లో పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలు చేపట్టలేదు. గత ఐదేళ్లలో విశాఖలో 119 ఘటనల్లో 120 మంది మృతి చెందారు. పరిశ్రమల్లో వెంటనే అంతర్గత విచారణ చేపట్టాలి. రెడ్ కేటగిరిలోని పరిశ్రమలన్నీ కచ్చితంగా ఎస్‌వోపీని పాటించాలి. ఎసెన్షియా ఫార్మా కంపెనీ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేస్తున్నాం. పరిశ్రమలో ఏం జరిగింది. లోపాలపై కమిటీ విచారిస్తుంది. నివేదిక వచ్చాక ఎవరు తప్పుచేసినా వదిలిపెట్టం. బాధిత కుటుంబాలు, క్షతగాత్రులకు పరిహారం కంపెనీ నుంచే ఇప్పిస్తున్నాం. ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యలు చేపడతాం. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ కోసం కూడా ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం'అని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు అచ్యుతాపురం ఫార్మా ప్రమాద బాధితులను మెడికవర్ ఆస్పత్రిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ప్రమాద వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అన్ని విధాలా చూసుకుంటుందని బాధితులకు సీఎం భరోసా ఇచ్చారు. ఎంత ఖర్చు అయినా రక్షించుకుంటామని హావిరీ ఇచ్చారు. తాము అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధైర్యం చెప్పారు. అవసరమైన వారికి ప్లాస్టిక్ సర్జరీ చేయిస్తామని అన్నారు. బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అయితే, మెడికవర్ ఆస్పత్రి దగ్గర సీఎం చంద్రబాబు భావోద్వేగం అయ్యారు. ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 17 మంది మృతి, 36 మందికి గాయాలయ్యాయాని అధికారులు చంద్రబాబుకు వివరించారు. 10 మందికి తీవ్రగాయాలు, 26 మందికి స్వల్పగాయాలు అయ్యాయని తెలిపారు. బాధితులందరికీ మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఫార్మా ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ప్రకటించారు. తీవ్ర గాయాల్కైనవారికి రూ.50 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు వెల్లడిరచారు. స్వల్ప గాయాల్కైన వారికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

అచ్యుతాపురం మృతులకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా

అచ్యుతాపురం ఆగస్ట్ 22 (నిఘా న్యూస్) అచ్యుతాపురంలోని ఏపీలోని అనకాపల్లి ఫార్మా కంపెనీలో బుధవారం జరిగిన రియాక్టర్ పేలుడు ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటిదాకా 18 మంది మృతి చెందగా దాదాపు 50 మందికి పైగా గాయలయ్యాయి. కాగా ఈ ఘటనతో ఉన్నత స్థాయి విచారణ జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. రియాక్టర్ ప్రమాద దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు పరిహారం ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. మృతి చెందిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.2 లక్షల రూపాయల పరిహారం. అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి యాభై వేల రూపాయలు పరిహారం చెల్లిస్తామని ప్రధాన మంత్రి కార్యాలయ సిబ్బంది ఓ ప్రకటనలో తెలిపింది. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ సంఘటనపై దిగ్భ్రాంతిని తెలియజేశారు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని తెలియజేశారు. ప్రమాదానికి ముఖ్యంగా సాల్వెంట్ లీక్ కావడం వల్లే జరిగిందని అంటున్నారు. రియాక్టర్ లో తయారయిన ప్రమాదకరమైన రసాయనాలు స్టోరేజ్ ట్యాంకులోకి మార్చే సమయంలోనే ఈ భారీ విస్ఫోటనం జరిగిందని ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనలో పేలుడు దెబ్బకు ఫ్యాక్టరీ భవనం గోడలు, కూలి పనిచేసే కార్మికులపై పడటంతో తీవ్రగాయాలయ్యాయి. ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిన ఘటనలో మృతి చెందినవారి కుటుంబాలకు విశాఖ జిల్లా కలెక్టర్ ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన కలెక్టర్ హరిందర్ ప్రసాద్. క్షతగాత్రులకు కూడా పరిహారం ప్రకటిస్తామని తెలిపారు. క్షతగాత్రులకు అయిన గాయాల తీవ్రతను బట్టి ఎక్స్ గ్రేషియా ఉంటుందన్నారు. ప్రస్తుతం కొందరు చికిత్స పొందుతున్న వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. అయితే ప్రస్తుతానికి మృతుల సంఖ్య పెరిగే అవకాశం లేదన్నారు. వారికి ఎంత పరిహారం చెల్లిస్తామన్నది త్వరలోనే చెబుతామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా మృతులు, క్షతగాత్రులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. మృతి చెందిన వారి ఒక్కొక్క కుటుంబానికి రూ. 2 లక్షలు, గాయపడి వారిని రూ.50 వేలు నష్టపరిహారం అందిస్తామని పీఎంఓ, వేదికగా వెల్లడించింది. సాల్వెంట్ లీక్ అవ్వడమే ప్రమాదానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.ఇదిలా ఉండగా.. ప్రమాదం జరిగి 20 గంటల్కైనా కంపెనీ యాజమాన్యం ఇంతవరకూ దీనిపై స్పందించలేదు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆందోళనలు

మొదటి పేజీ తరువాయి...

చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేసారు. చేవెళ్లలో సబితతో కలసి కెటిఆర్ ధర్నాకు దిగారు. జిల్లాల్లో నేతలు ధర్నాల్లో పాల్గొన్నారు. రైతు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని పిలిచారు. రుణమాఫీ జరిగిందో లేదో గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా చేపట్టింది. చేవెళ్లలో నిర్వహించిన ఈ ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్ 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలిపెట్టం' అని ఘాట్కైన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని, భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని అంతం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెండపడుతామన్నారు. రైతు రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్కోడా గ్రామానికి వెళ్లానని గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. డిసెంబర్ 9 న అధికారంలోకి రాగానే రైతు రుణమాఫి చేస్తానని సోనియా గాంధీ విరీదా ఒట్టు వేసి చెప్పాడని రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రైతుల రుణమాఫి కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుల్ల విరీద ఒట్టు పెట్టారని.. రైతు రుణమాఫి చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. 'దేవెళ్ళు కూడా అడుగుతున్నారు. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని మమ్మల్ని మోసం చేశాడని తనద్దెన శ్కెలిలో సీఎంపై విరుచుకుపడ్డారు కేటీఆర్. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని బ్జడెట్‌లో చూస్తే రూ. 26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైకులు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అసెంబ్లీలో జరిగిన అవమానంపైనా కేటీఆర్ మాట్లాడారు. 'అసెంబ్లీలో సబితక్క పాపం ఒక్క మాట అనలేదు. ఇంట్లో దోమలు కుడుతున్నాయి. ఇంటి బయలకు పోతే కుక్కలు కరుస్తున్నాయని అసెంబ్లీలో సబితక్క మాట్లాడిరది. అక్కలను నమ్ముకుంటే నీ బ్రతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుందని సబితమ్మను టార్గెట్ చేశారు రేవంత్. నిండు శాసనసభలో సబితక్కను అవమానించారు. అని సీఎం రేవంత్ రెడ్డి తీరును తూర్పారబట్టారు. రైతు రుణమాఫీ కాలేదని రైతులందరూ ఇవాళ రేవంత్ రెడ్డి చావు డబ్బు కొడుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. కొండారెడ్డిపల్లి రైతుల దగ్గరకు పోదామని తాను సవాల్ చేస్తే, తన సవాల్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వీకరించలేదు ఎద్దేవా చేశారు. కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫి జరిగిందని రైతులు చెబితే తాను వెంటనే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు. రూ. 7,500 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బ్యాంకర్లతో అంటున్నారని, ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల రైతు రుణమాఫి చేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తిగా చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. రైతుబంధు కోత పెట్టేందుకు కూడా రేవంత్ సర్కార్ సిద్ధంగా ఉందన్నారు.

పంచాయతీల్లో పనుల కోసం...

4500 కోట్ల నిధులు మంజూరు

మొదటి పేజీ తరువాయి...

అడుగులు వేస్తున్నామన్నారు. మన గ్రామాలను మనమే పరిపాలించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా గ్రామాలు బాగుపడ్డాయని, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సోషల్ ఆడిట్ కోసం పోలీసు ఉన్నతాధికారి సేవలు వినియోగించుకుంటామన్నారు. చిత్తశుద్ధితో పనిచేసే వారిని సైతం గతంలో బెదిరింపులకు గురిచేశారన్నారు. ఈ విషయంపై లోతుగా అధ్యయనం చేసే కొద్ది చాలా విషయాలు బయటపడుతున్నాయని చెప్పారు. గ్రామాభివృద్ధి కోసం పారదర్శకంగా పనిచేస్తామని, రేపు దేశంలో ఎన్నడూ లేని విధంగా 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు పవన్ కల్యాణ్ చెప్పారు. గ్రామ సభల్లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. మొత్తం 87 రకాల పనుల కోసం రూ.4,500కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. ఆ పనులకు సంబంధించి గ్రామ సభల్లో తీర్మానాలు చేస్తామన్నారు. దాదాపు 9 కోట్ల ఉపాధి దినాలతో 54 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కాగా, గతంలో గ్రామాల కోసం ఖర్చు చేయని నిధులపై శ్వేతపత్రం విడుదల చేస్తామని ప్రకటించారు. ఫార్మా సెజ్‌లో జరిగిన ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చాలా వరకు కంపెనీల్లో రక్షణ చర్యలు చేపట్టడం లేదన్నారు. సేఫ్టీఆడిట్ చేయమని అన్ని కంపెనీలను కోరామన్నారు. ముఖ్యంగా ఫార్మా కంపెనీల విషయంలో ఎక్కువగా ఉందన్నారు. పొల్యూషన్ ఆడిట్ జరగాలని చెప్పామని, కానీ మా కంపెనీ మూసేస్తారా? అనే భయంలో కంపెనీ యాజమాన్యాలు ఉన్నాయన్నారు. ప్రమాదంలో యాజమాన్యం నిర్లక్ష్యం ఉన్నట్లు తెలుస్తోందన్నారు. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని గతంలో చాలాసార్లు చెప్పామన్నారు. సెప్టెంబర్ లో విశాఖ ప్రాంతాల్లో భద్రతా చర్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రతి వారం ఏదో ఒక ప్రమాదం జరగడం బాధాకరమన్నారు. సంతాపం ప్రకటించి పరిహారం ఇవ్వడం సమస్యకు పరిష్కారం కాదని, ప్రతి కార్మికుడి ప్రాణ రక్షణ ముఖ్య మన్నారు.

సెబీ చైర్మన్ రాజీనామా చేయాలి

హైదరాబాద్ ఆగస్ట్ 22 (నిఘా న్యూస్) తెలంగాణలో బిఆర్ఎస్ లేదు. అది ఎప్పుడో బీజేపీలో కలిసిపోయిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈడి ఆఫీస్ ముందు టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టారు. గన్ పార్క్ నుండి ఈడీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కోమటి రెడ్డి మాట్లాడుతూ ఆదాని మెగా కుంభకోణం పై విచారణ జరపాలన్నారు. సెబీ చైర్మన్ అక్రమాలపై జేపీసీ వేయాలని, సెబీ చైర్మన్ రాజీనామా చే

హబ్సిగూడ డివిజన్ గణేష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర స్వామి 353 వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని పరమేశ్వర్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నామ్ రాజ్ రెడ్డి, వలపు శ్రీకాంత్ యాదవ్, రాఘవేంద్రస్వామి మఠం మేనేజర్ ఏం.న్.రమేష్, విచరణకర్త బండి వినయ్ ఏం.రమేష్ ఉపేందర్ రెడ్డి గురు రాజా విజయ్ విట్టల శ్రీనివాస్ దేశాయ్ అనుమేష్ కులకర్ణి కేశవ్ బార్తెస్ సందీప్ ఆకారపు అరుణ్ భాస్కర్ గంగపుత్ర షాగా శ్రీధర్ గరిక సుధాకర్ రఘు శంకర్ సతీష్ గౌడ్ సచిన్ అశోక్ భాస్కర్ ముత్యాల బాబు తదితరులు పాల్గొన్నారు.

-హబ్సిగూడ, ఆగస్టు 22 (నిఘా న్యూస్):

మద్యం తాగి వాహనాలు నడిపితే పదివేల జరిమానా

పాకాల ఎస్ఐ మహేష్ బాబు

చంద్రగిరి, ఆగస్ట్ 22 (నిఘా న్యూస్): పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మహేష్ బాబు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాకాల ఎస్ఐ మహేష్ బాబు మాట్లాడుతూ నూతన చట్టాలు అమలులోకి రావడంతో మద్యం తాగి వాహనాలు నడిపితే పదివేల రూపాయలు,బహిరంగ ప్రదేశాలలో ధూమపానం, మద్యం తాగిన,వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోకపోయినా,అతివేగంగా వాహనాలు నడిపినా వారికి వెయ్యి రూపాయలు జరిమానా విధించ పడుతుందని అన్నారు.లైసెన్స్ లేనివారికి ఐదు వందల రూపాయలు జరిమానా విధించ బడుతుందని అన్నారు.మైనర్లు వాహనాలు నడపరాదని,వారికి వాహనాలు ఇవ్వరాదని అలా ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పాకాల మండల పరిధిలో ప్రమాదాల నివారణకు తగు భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ద్వారక నగర్ లో అధ్వానంగా మారిన రోడ్లు

కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 22 (నిఘా న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారంలోని ద్వారక నగర్ కాలనీలో రోడ్ల పరిస్థితి దారుణంగా మారింది. పట్టించుకోని అధికార యంత్రాంగం రోడ్లపై దృష్టి పెట్టాలని అధికారులను కోరిన దరువు అంజన్న. కాలనీ రోడ్లకు నిధులు సాంక్షన్ అయినప్పటికీ పట్టించుకోని అధికారులు ప్రశ్నించగా రేపు మాపు అంటూ పొడిగిస్తున్నారు. ఈ రోడ్లపై అధికారులు దృష్టి పెట్టి పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు. ఇట్టి రోడ్ల విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అధికారులకు ఈ ద్వారక నగర్ కాలనీ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని కోరారు. కాలనీవాసులు దరువు అంజన్న శేఖర్ హనుమంత్ రెడ్డి మహేందర్ రామరాజు శ్రీశైలం కోరారు.

అక్రమ మద్యం స్వాధీనం

చంద్రగిరి, ఆగస్ట్ 22 (నిఘా న్యూస్): పాకాల మండలం దామల చెరువులో దుద్దు పురుషోత్తం గుప్త అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని సమాచారం రావడంతో పోలీసులు ఇంటిని పరిశీలించగా అక్కడ ఉన్న 27 మద్యం బాటిల్లు గురువారం స్వాధీనం పరచుకోవడం జరిగింది. అక్రమంగా మద్యం అమ్ముతున్న అతన్ని పాకాల పోలీసులు పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి కేసు నమోదు చేశారు.

కాంగ్రెస్ ధర్నాకు ఉప్పల్ నేతలు

ఉప్పల్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): అదానీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలు చేపట్టింది. అందులో భాగంగా హైదరాబాద్ గన్ పార్క్ వద్ద కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఉప్పల్ నుంచి ఈడీ ఆఫీస్ వరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నిరసన ధర్నాలో పాల్గొన్నారు. హిండెన్బర్గ్ ఆరోపణల నేపథ్యంలో అదానీపై జేపీసీతో విచారణ జరపాలని, సెబీ ఛైర్పర్సన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.

శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు

విశాఖపట్నం, ఆగస్టు 22 (నిఘా న్యూస్): నిరుద్యోగ యువతకు ఆధునిక సాఫ్ట్ వేర్, హార్డ్వేర్ సాంకేతిక అంశాలపై సెంట్రల్ ఎక్సైస్ ఇన్ మారి టైం అండ్ షిప్ బిల్డింగ్(సెమ్స్) విశాఖ పోర్టు అథారిటీ సంయుక్తంగా శిక్షణ ఇస్తున్నాయి. ఇందులో భాగంగా వేర్ హౌస్ ఎగ్జిక్యూటివ్, వేర్ హౌస్ పిక్కర్ వంటి విభాగాలలో శిక్షణ నిచ్చారు. కోర్సు పూర్తి చేసిన గురువారం విశాఖలో పోర్టు చైర్మన్ అంగమత్తు సర్టిఫికెట్లను అందజేశారు.

మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

రాచకొండ సీపీ సుధీర్ బాబు

మల్కాజిగిరి, ఆగస్టు 22 (నిఘా న్యూస్): రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు విభాగాల అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఎల్ బి నగర్ లోని రాచకొండ ఐటి సెల్, ఎస్ఓటీ, సీసీఎస్ కార్యాలయాల సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఐటి సెల్ కార్యాలయ సిబ్బందితో మాట్లాడి, రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పలు కేసుల దర్యాప్తులో సాంకేతిక ఆధారాలను అందించడంతో పాటు, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్, 100 డయల్ వంటి అత్యవసర సేవల అమలులో ఐటి సెల్ పోషిస్తున్న పాత్రను అభినందించారు. ఐటి సెల్ కార్యాలయంలోని సోషల్ మీడియా, ఇతర విభాగాల స్టాఫ్ పనితీరు సమీక్షించారు. సీసీటీవీల అవసరాన్ని ప్రజల్లో మరింతగా ప్రచారం చేయాలని, వాటి నిర్వహణను మరింత పటిష్టం చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల వద్దకు పోలీసులు మరింత త్వరగా చేరుకునేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని, నూతన విధానాలను రూపొందించాలని సూచించారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎస్ఓటీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. రాచకొండ పరిధిలో డ్రగ్స్, కల్తీ విత్తనాలను సరఫరా చేసే ముఠాలను ఉక్కుపాదంతో అణచివేయాలని సూచించారు. సీసీఎస్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. రాచకొండ పరిధిలో దొంగతనాలకు పాల్పడే అంతర్రాష్ట్ర ముఠాలను పట్టుకోవాలని, ఎటువంటి దొంగతనాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఇళ్లలో లేని సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరింతగా ప్రచారం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, ఎస్ఓటీ డీసీపీ మురళీధర్, ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఎసిపి రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

పీలేరు అర్బన్ సిఐ పి.యుగంధర్

పీలేరు, ఆగస్టు 22 (నిఘా న్యూస్): ప్రయాణికుల ప్రాణాలు మీ చేతిలోనే ఉంటాయని, డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ మాషా అల్లా ఆటో డ్రైవర్లకు సూచించారు. స్థానిక సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్ మాషా అల్లా ఆటో డ్రైవర్ల సమావేశంలో ఆటో డ్రైవర్ల కు నియమాలు, నిబంధనలు గురించి పలు సూచనలు సలహాలు అందజేశారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, పరిమితికి మించి ఆటో ఎక్కించుకోరాదని, ఆటో డ్రైవర్లు యూనిఫామ్ కచ్చితంగా ధరించాలని తెలిపారు. రోడ్లపై ఆటోలను ఇష్టానుసారం నిలబరాదని అన్నారు. అన్ని నియమాలు తెలిసినా కొందరు ఆటో డ్రైవర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే వ్యవహార శైలి మార్చుకొని ప్రజలకు, పోలీసులకు సహకరించాలని కోరారు. ఆటోలో గుర్తింపు కార్డు ఖచ్చితంగా అతికించాలన్నారు. ఈ గుర్తింపు కార్డులో ప్రయాణికులకు ఉపయోగపడేలా డ్రైవర్ వివరాలు ఉంటాయని తెలిపారు. వీటి ద్వారా ప్రయాణికులు ఆటో డ్రైవర్ వివరాలు తెలుసుకునే వీలుంటుందని తెలిపారు. అనంతరం గుర్తింపు కార్డులను,ఆటో సీరియల్ నెంబర్లను ఆవిష్కరించి ఆటో డ్రైవర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఎస్.ఐ బాలకృష్ణ, ఆర్టీసీ బస్టాండ్ మాషా అల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు చాంద్ బాషా, కార్యదర్శి మహబూబ్ బాషా, ఆటో యూనియన్ నాయకులు మహమ్మద్ ఖాసిం, కిషోర్ కుమార్ రాజు, పి.ఖాదర్ వలీ(మారెళ్ళ), ఎస్.రఫీ, ఎస్.వసీం, బీరువా రఫీ ఎస్.జాకీర్, ఎస్. మహమ్మద్ అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు నిబంధనలపై అవగాహన

ఇల్లందు, ఆగస్టు 22 (నిఘా న్యూస్): భద్రాద్రి జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ఇల్లందు పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్లో ఆటో డ్రైవర్ల కు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అలానే డ్రైవర్లు యూనిఫామ్ ధరించటం డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్. ఆర్ సి.ఫార్మేట్ ఫిట్నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడ రాదని. ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రాంతాల్లో డ్రైవింగ్ సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ మధ్యకాలంలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తున్నారన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా కొందరు, ఆటోలలో సౌండ్ బాక్స్ ఏర్పాటు చేసుకోని ఆటోలు నడుపుతున్నారని ఇలాంటివి మానుకోవాలని సూచించారు. ముఖ్యంగా అనుమానస్పద వస్తువుల రవాణా దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి ఆటోలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

గాదరి కిషోర్ పై దాడికి ఖండన

మాల మహానాడు నాయకులు కూచిమల్ల

వలిగొండ, ఆగస్టు 22 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం తిరుమలగిరి పట్టణంలో చేపట్టిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని నిరసనలో పాల్గొన్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌పై దాడి చేసిన కాంగ్రెస్ నేతలను సహించేది లేదని, వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వలిగొండ మండల మాల మహానాడు నాయకులు కూచిమల్ల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి పట్టణంలో రుణమాఫీ చేయాలని చేపట్టిన రైతు నిరసన దీక్షపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలు రాళ్లతో, కోడి గుడ్లతో దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేశారని విలేకరుల సమావేశంలో ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరునికి ఉందని గుర్తు చేశారు. మాజీ దళిత ఎమ్మెల్యే కాబట్టే ఇలాంటి దాడులకు పాల్పడ్డారని, మాజీ దళిత ఎమ్మెల్యే అంటే చులకన బావం ఎందుకని ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. ఇదేనా ప్రజా పాలన అని ఎద్దేవా చేశారు. ఇకనైనా దళితులపై దాడులు మానుకోవాలని హెచ్చరించారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి: బిఆర్ఎస్

కుంటాల, ఆగస్టు 22 (నిఘా న్యూస్): మండలం లోని అర్లి ఎక్స్ రోడ్ వద్ద ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ మాజీ లోలం శ్యాంసుందర్ రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ఆందోళన కార్య క్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా లోలం శ్యాంసుందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రాష్ట్రంలోని రైతులందరికీ రెండులక్షల రూపాయల రుణమాఫీ చేస్తామంటూ ప్రక టించిందని, కానీ ఆగస్టు 15 దాటినా నేటికి రైతులందరికీ రుణమాఫీ చేయక మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చేసిన ప్రకటన వల్ల రైతులు సంతోషపడ్డారని, తీరా ఆగస్టు 15 న ఇచ్చిన ప్రకటనతో రైతుల్లో నిరాశ నిస్పృహలు అలుముకున్నాయని అన్నారు. రెండు లక్షల పైన ఉన్నరైతులందరికీ వెంటనే రెండు లక్షలు మాఫీ చేసి మిగతా డబ్బులు రైతులు చెల్లించి నప్పుడు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుత సమయంలో రైతుల వద్ద చిల్లిగవ్వ ఉండదని,పంట పెట్టుబడులకు అవసరం ఉంటాయని పేర్కొన్నారు. పంట పెట్టుబడిని సైతం ఇవ్వ కపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నా రని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,బి ఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గం సమన్వయ సభ్యులు,లోలం శ్యాంసుందర్ బిఆర్ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్,టిఆర్ఎస్ కుంటల మండల కన్వీనర్ దత్తు,బి ఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్,మాజీ ఎంపీపీలు సాగర్,సాయన్న, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ దిగంబర్,నాయకులు శ్రీనివాస్రావు రాజు,సాయ రెడ్డి,భోజారెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా చౌక్ లో బిఆర్ఎస్ నేతల ధర్నా

కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ నేతలు

తాండూరు, ఆగస్టు 22 (నిఘా న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజు గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. తాండూరు పట్టణ కేంద్రంలోని ఇందిరా చౌక్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బేషరతుగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అందజేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు, శ్రీనివాస్ చారి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు బషారథ్ అలీ తదితర టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మత్స్యకారుల చేయూత

పెబ్బేరు, ఆగస్టు 22 (నిఘా న్యూస్): పెబ్బేరు మండలం శాఖాపురం గ్రామానికి చెందిన తెలుగు పెంచికలపాడు కృష్ణయ్య అనారోగ్యంతో మంగళవారం అకాల మరణం చెందారు. వారూ బీదరికంతో ఉండటంతో మృతుడు కుటుంబ సభ్యులకు పెబ్బేరు మత్స్యకార సంఘం సభ్యులు 9వేల రూపాయలు మృతుని కుటుంబానికి శాఖాపురం మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం మండల అధ్యక్షుడు గోల్డ్ బాలస్వామి, గ్రామ అధ్యక్షుడు కురుమూర్తి, గోనెల సహదేవుడు, చింతకాయల భీముడు,సొప్పరీ బీచుపల్లి,యువజన సంఘం అధ్యక్షుడు సంగనమోని శ్రీనివాసులు, భరత్, చెన్నయ్య, ఎల్లయ్య, నారాయణ, సంద కేశవులు,మదన్న తిరుపతయ్య జ్యోతిరావు పూలే యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉప్పల్ భగాయత్ లో ఓపెన్ జిమ్ కోసం కృషి

ఉప్పల్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లో వాకర్స్ కోసం ఓపెన్ జిమ్ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి లు పేర్కొన్నారు. ఉప్పల్ భగాయత్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆహ్వానం మేరకు గురువారం రజిత రెడ్డి, పరమేశ్వర్ రెడ్డిలు హెచ్ఎండీఏ లే అవుట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వాకర్స్ ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డి దృష్టికి పలు విషయాలను తీసుకొచ్చారు. లే అవుట్ లో వాకర్స్ కోసం ఓపెన్ జిమ్ను ఏర్పాటు చేయాలని కోరారు. దీంతోపాటు స్థల పరిరక్షణ కోసం కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాకర్స్ ప్రతినిధుల వినతిపై వారు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఓపెన్ జిమ్ ఏర్పాటుతో పాటు పరిరక్షణ కోసం కూడా కావాల్సిన చర్యలను చేపట్టనున్నట్టుగా తెలిపారు. కార్యక్రమంలో ఈ ఈ నాగేందర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ వాకిటి బుచ్చి రెడ్డి మేకల రంగా రెడ్డి బజారు పాండు ఈగ సంతోష్ ముదిరాజ్, దుబ్బ వెంకట్ రెడ్డి, దేవి రెడ్డి డిరవీందర్, శ్రీశైలం విద్యాసాగర్ రెడ్డి సుధాకర్ రెడ్డి ఫకీర్ నర్సింహా రెడ్డి వెంకన్న గౌడ్, శ్రీనివాస్ ప్రభాకర్,మహేందర్ రెడ్డి పెంటయ్య అయ్యప్ప రెడ్డి శ్రీనివాస్ నాగార్జున రెడ్డి లక్ష్మి పత్తి గుప్తా, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఔషధ మొక్కలపై అవగాహన సదస్సు

గోకవరం, ఆగస్టు 22 (నిఘా న్యూస్): ఆధునిక ఆచరణలో సాంప్రదాయ మూలికల కొత్త విధానాలు ప్రామాణీకరణ, సూత్రీకరణను సవాలుపై జాతీయ సదస్సును 23,24 తేదీలలో జరుగుతుందని ఆదర్శ ప్రిన్సిపల్ డాక్టర్.త్రినాథరావు తెలియజేశారు. ఫార్మా కాగ్నెన్సీ అనే సబ్జెక్టు మీద విద్యార్థులు చిత్ర ప్రదర్శన ద్వారా తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ కనకరాజు, సెక్రటరీ డాక్టర్ నాగమణి పాల్గొంటారని వైస్ ప్రిన్సిపల్ సుజిని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రేమ్ కుమార్ దీపిక ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు సుమారు 200 ఔషధ మొక్కలను ప్రదర్శిస్తారని తెలియజేశారు. ఈ ప్రదర్శనలు తిలకించడానికి గోకవరం మండలంలో గల హై స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులు విద్యార్థులను ఆహ్వానించడం జరిగిందని కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు.

ఫెర్నాండెజ్ లో రాహత్ క్రైసిస్ కేంద్రం ప్రారంభం

హైదరాబాద్, ఆగస్ట్ 22 (నిఘా న్యూస్): మహిళా సాధికారతకు నిబద్ధతకు పేరుగాంచిన ఫెర్నాండెజ్ ఫౌండేషన్, ఇన్విజిబుల్ స్కార్స్ ఫౌండేషన్‌తో కలిసి రాహత్ క్రైసిస్ సెంటర్‌ను గురువారం ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ క్రిస్టినా స్కాట్, తెలంగాణ-ఏపీకి బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, ఎండీ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ క్రిస్టినా స్కాట్ మాట్లాడుతూ మహిళలు, బాలికలకు మద్దతు ఇవ్వడం యూకే అంతర్జాతీయ పనిలో ప్రధానమైనదని అన్నారు. లింగ సమానత్వం కోసం మా దృష్టి 3-ఈ సూత్రంగా మార్గనిర్దేశం చేయబడిందన్నారు. బాలికలకు విద్యను అందించడం, మహిళలు-బాలికలకు సాధికారత కల్పించడం, లింగ ఆధారిత హింసను అంతం చేయడం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో డా.మైమూనా అహ్మద్, ఏక్తా వివేక్ వర్మ పాల్గొన్నారు.

మానవ మృగాలును మట్టుబెట్టాలి

పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నేత జయప్రకాష్ డిమాండ్

గద్వాల జోగులాంబ, ఆగస్టు 22 (నిఘా న్యూస్): భారత దేశంలోని కోల్ కతా లోని ఆర్ జీ కార్ వైద్య శాలలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారానికి పాల్పడిన మానవ మృగాలును మట్టు పెట్టాలని తెలంగాణా రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్(ఐ ఎన్ టియు సి)జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు విధిస్తే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని ఆయన మాట్లాడుతూ అన్నారు. అభం శుభం తెలియని చిన్నారుల నుంచి వృద్ధాప్యంలో ఉన్న మహిళలపై అత్యాచారానికి పాల్పడుతున్న మనిషి రూపంలో ఉన్న మానవ మృగాలను వెంటాడి వేటాడి పట్టుకొని న్యాయ స్థానంలో నిలువబెట్టి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, వారిని ఉరి తీయాలని యూనియన్ జిల్లాఅధ్యక్షులు జయప్రకాశ్ డిమాండ్ చేశారు.

ఎన్నిసార్లు అవగాహన కల్పించినా.. వాహనదారుల్లో మార్పు రావడం లేదు

ఉప్పల్ రింగ్ రోడ్డులో ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్

ఉప్పల్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): ఉప్పల్ రింగ్ రోడ్డులో గురువారం మల్కాజిగిరి ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసరావు, ఉప్పల్ ట్రాఫిక్ ఎస్సై లక్ష్మీమాధవి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు నంబర్ ప్లేట్లు లేని వాహనాలను ఆపి చలాన్లు వేసి, వాహనదారులకు అవగాహన కల్పించారు. 95 బైక్లు, ఐదు కార్లను పట్టుకొని చలాన్లు వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ సరైన పద్ధతిలో ఉండాలని, లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, ద్విచక్ర వాహనం నడిపే వారికి హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ వాహనదారులకు ఎన్నిసార్లు అవగాహన కల్పించినప్పటికిని వారిలో మార్పు రావడంలేదని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

హత్యాచార నిందితుడిని శిక్షించాలి

భీమిలి, ఆగస్టు 22 (నిఘా న్యూస్): భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా మండలి ఆధ్వర్యంలో గురువారం కలకత్తాలో వైద్య విద్యార్థి హత్యాచార నిందితుడుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ జాతీయ ఆర్గనైజింగ్ చైర్మన్ ఓరుగంటి సుబ్బారావు ఆదేశాలతో విజిలెన్స్ కమిటీ జాతీయ కార్యదర్శి భాగం స్వాతి సుధాకర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.రాజకుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలపడం జరిగింది.

గుమ్మడిదలలో బిఆర్ఎస్ నేతల ధర్నా

గుమ్మడిదల, ఆగస్టు 22 (నిఘా న్యూస్): ఆకాంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం గుమ్మడిదల బస్ స్టాండ్ చౌరస్తా ప్రాంగణంలో బీఆర్ఎస్ అధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆదర్శ్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికలకు ముందు రెండు లక్షల వరకు రుణమాఫీని అందరికీ వర్తింప చేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికలు కాగానే రైతు రుణమాఫీ కోసం రూ.40 వేల కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని, కానీ కేబినెట్ మాత్రం కేవలం 31 వేల కోట్లకు మాత్రమే అనుమతిచ్చిందన్నారు. బడ్జెట్లో 26 వేల కోట్లకు మాత్రమే ఆమోదం తెలిపి రైతులను మోసం చేశారని ఆరోపించారు. బడ్జెట్లో కేటాయించిన రూ.26 వేల కోట్ల నుంచి కేవలం 18 వేల కోట్ల రూపాయలే ఖర్చు చేసి రైతులను నిలువునా ముంచినట్లు మండిపడ్డారు. కనీసం 40 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ లబ్ధి చేకూరనట్టుగా తెలుస్తుందని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటిసి బాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, సీనియర్ నాయకులు గౌరీ శంకర్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

యాలాద్రి స్మారక స్తూపం ఆవిష్కరణ

మధిర, ఆగస్టు 22 (నిఘా న్యూస్): అమరజీవి కామ్రేడ్ గోసు యాలాద్రి పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు అన్నారు. గురువారం మండలంలోని అల్లినగరం గ్రామ సిపిఐ మాజీ సర్పంచ్ గోసు యాలాద్రి సంతాప సభ అల్లినగరం గ్రామంలో జరిగింది. కాగా గోసు యాలాద్రి సేవలకు గుర్తుగా గ్రామంలో స్మారక స్తూపాన్ని నిర్మించారు.స్మారక స్తూప ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బెజవాడ రవిబాబు స్మారక స్తూపాన్ని ఆవిష్కరించి యాలాద్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో బెజవాడ రవిబాబు మాట్లాడుతూ యాలాద్రి కమ్యూనిస్ట్ పార్టీలో కార్యకర్త నుండి మొదలుకొని పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా, మండల నాయకునిగా అల్లినగరం గ్రామ సర్పంచిగా పనిచేసి కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసారని గుర్తుచేశారు. యాలాద్రి కుటుంబం ఇప్పటికి కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా,సానుభూతి పరులుగా ఉండి పార్టీకి పనిచేస్తున్నారని అన్నారు. కుటుంబ సభ్యులు యాలాద్రికి స్మారక స్తూపాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించడం గొప్ప పరిణామమని, రానున్న తరానికి యాలాద్రి స్తూపం చెరగని చరిత్రకు నాంది పలుకుతుందని అన్నారు. యాలాద్రి మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటని, ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోని యువత కమ్యూనిస్ట్ పార్టీలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మంగళగిరి రామాంజనం, అన్నవరపు సత్యనారాయణ, మాధవరెడ్డి, గోపి, రాజా యాదాద్రి కుటుంబ సభ్యులు సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజాబహదూర్... వెంకటరామరెడ్డి జయంతి వేడుకలు

అంబర్ పేట, ఆగస్ట్ 22 (నిఘా న్యూస్): సమాజానికి పేద ప్రజలకు మొట్టమొదటి నగర పోలీస్ కమిషనర్ (కోత్వాల్) స్వర్గీయ రాజాబహదూర్ వెంకటరామరెడ్డి అందించిన సేవలు నేటి తరానికి మార్గదర్శమని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. రాజా బహదూర్ వెంకటరామరెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి 155వ జయంతి వేడుకల ఘనంగా జరిగాయి. నారాయణగూడ వైఎంసీఎ చౌరస్తాలోని జరిగిన కార్యక్రమంలో సిపి ముఖ్యఅతిథిగా పాల్గొని రాజా బహదూర్ వెంకట్ రామ్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం సిపి మాట్లాడుతూ రాజాబహదూర్ వెంకటరామిరెడ్డి 14 ఏండ్లు సమర్థవంతంగా విధులను నిర్వర్తించి నిజాం ప్రభుత్వ మన్నలను పొందారని తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా కళాశాల హాస్టల్ ను ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయ మని పేర్కొన్నారు. అనంతరం రాజా బహదూర్ వెంకట్ రామరెడ్డి పేరిట విధి నిర్వహణలో ఉత్తమ సేవలందిస్తున్న హైదరాబాద్,మీర్ చౌక్ పోలీస్ స్టేషన్ డీఐ దిలీప్ కుమార్, గచ్చిబౌలి ట్రాఫిక్ సీఐ ఎస్.శేఖర్ కు సిపి బంగారు పతకాలతో సత్కరించి ఐదువేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ బి.బాలస్వామి, అబిడ్స్ ఏసీపీ శంకర్, సొసైటీ కార్యదర్శి తీగల మోహన్ రెడ్డి. నాయకులు సుకన్యరెడ్డి, వాసుదేవా రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్ రాంరెడ్డి, నారాయణగూడ సీఐ యు. చంద్రశేఖర్, డీఐ నాగార్జున, ఎస్సైలు షఫీ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ లో బిఆర్ఎస్ నాయకుల ధర్నా

మేడ్చల్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణ మాఫీ చేయాలంటూ మేడ్చల్లో బి ఆర్ ఎస్ నేతలు కదం తొక్కారు. మేడ్చల్ లోని అంబేడ్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ రుణమాఫీ పేరుతో రైతులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీల్లో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం సౌకర్యం తప్ప ఏ ఒక్క హామీ అమలు కాలేదని ఆరోపించారు. రైతు ఏడ్చిన రాజ్యం ఉండదు, ఎద్దు ఇచ్చిన వ్యవసాయం ఉండదు అన్న విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రహించాలని సూచించారు. రుణమాఫీ అంటూనే తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి, ఐటి కట్టిన వారికి రుణమాఫీ ఉండదు అంటూ మోసం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే సర్పంచుల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వంకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని పేర్కొన్నారు. రైతుల పైన కాంగ్రెస్ ప్రభుత్వంకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్సీనియర్ నేత రాజ మల్లారెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి,మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు హరత్ రెడ్డి, సందీప్ గౌడ్ నడికొప్పు నాగరాజు, యునిష్ పాషా, జీవన్ సురేందర్ గౌడ్ హేమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు

హాజరైన ఈటల రాజేందర్, కార్పొరేటర్ చేతన

హబ్సిగూడ, ఆగస్టు 22 (నిఘా న్యూస్): రామంతపూర్ గణేష్ నగర్ లోని మంత్రాలయ రాఘవేంద్ర స్వామి మఠం ఆరాధన మహోత్సవాలను పురస్కరించుకొని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఘవేంద్ర స్వామి మఠం నిర్వాహకులు ఈటల రాజేందర్, కక్కిరేణి చేతనను ఘనంగా సత్కరించారు. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మేడ్చల్ మండల పిఆర్టియు నూతన కార్యవర్గం

మేడ్చల్, ఆగస్ట్ 22 (నిఘా న్యూస్): మేడ్చల్ మండల శాఖ పి ఆర్ టి యు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా ఆర్ మధుసూదన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా గుర్రం రజిత, అసోసియేట్ అధ్యక్షుడుగా జి.తవిటినాయుడు, ఉపాధ్యక్షులుగా వి.హరీష్, మహిళా కార్యదర్శిగా వెంకటరత్నం, మహిళా ఉపాధ్యక్షురాలుగా బి.లతాశ్రీ,కార్యదర్శిగా కె.జగదీష్, టి.హరీష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వై.రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చిరుదుప్పుల ఆనంద్ రెడ్డి, ప్రధానోఉపాధ్యాయులు శంకరయ్య, మంజుల, నివాస్, వేణు మాధవ్, మాణిక్యాలరావు, రాజయ్య, వినయశ్రీ, వివిధ మండలాల అధ్యక్షులు క్రిష్ణ, మహేష్, యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో.. అభినందనీయంగా వైద్య సేవలు

ఆసుపత్రి సూపరింటెండెంట్ అనురాగిని రెడ్డిని సన్మానించిన కాలనీ వాసులు

శేరిలింగంపల్లి, ఆగస్టు 22 (నిఘా న్యూస్): కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో ప్రసూతి సేవలు బేష్ అని మియాపూర్ ప్రజయ్ సిటీ అపార్ట్మెంట్ సెంట్రల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాయుడు శ్రీరాంనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శివకుమార్ కితాబునిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ అనురాగిని రెడ్డిని, ఆర్ఎంఓ డాక్టర్ చంద్ర కృష్ణను సన్మానించారు. సూపరింటెండెంట్ వచ్చినప్పటి నుంచి ఆసుపత్రిలో ఓపీలు ఎక్కువగా పెరిగాయని డెలివరీ పేషెంట్లు అధికంగా వస్తున్నారని అందుకు సూపరింటెండెంట్ పై నమ్మకంతో కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ప్రసూతి సేవలు తెలుసుకొని వెంకట శ్వేత ఫ్యామిలీ సాఫ్ట్ వేర్ ఇంజనీరు అయినప్పటికీ పురుడు కోసం కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి సూపరింటెండెంట్ పై నమ్మకంతో వచ్చి మగ బిడ్డకి జన్మనివ్వడం జరిగిందని ఆసుపత్రిలో అందుతున్న సేవలకు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ చంద్ర కృష్ణ, వెంకటరమణ డాక్టర్ మల్లేష్ వెంకటేష్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

వధూ వరులను ఆశీర్వదించిన ప్రముఖులు

అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 22 (నిఘా న్యూస్): ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి తనయుడు పలుగుల ప్రణయ్ రెడ్డి వివాహం రమ్యరెడ్డితో పెద్దఅంబర్ పేట్ పరిధిలోని విఆర్ సి కన్వెన్షన్ లో గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. నూతన వధూవరులను మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ లు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, బోడుప్పల్ బిఆర్ఎస్ నాయకులు మంద సంజీవరెడ్డి, ఘట్కేసర్, పోచారం మున్సిపల్ లు, పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్ల పలువురు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ, ఆయా పార్టీల నాయకులు అధికారులు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు.

ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

హాజరైన మున్సిపల్ చైర్మన్ తుమ్మల

అమీన్ పూర్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పిజెఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో గురువారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ మహాదేవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పన రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు చౌటకురి మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన డీఈఓ

మేడ్చల్, ఆగస్ట్ 22 (నిఘా న్యూస్): గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం జిల్లా విద్యాధికారినీ విజయ కుమారీ చేతుల మీదుగా రోటరీ క్లబ్ వారు సమకూర్చిన కంప్యూటర్ ల్యాబ్, భారతి ఫౌండేషన్ వారు సమకూర్చిన లైబ్రరీ, సమర్తన్ ట్రస్ట్ వారు సమకూర్చిన ఆర్వో వాటర్ ఫిల్టర్‌ని ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్.రంగాచారి, భారతి ఫౌండేషన్ కోఆర్డినేటర్ సతీష్, రోటరీ క్లబ్ కంప్యూటర్ బోధకురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బైక్ ని ఢీకొన్న కారు యువకుడి మృతి

ఉప్పల్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): బైక్, కారు ఢీకొనడంతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఉప్పల్ పీఎస్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాలు ప్రకారం గద్వాల జిల్లాకు చెందిన రాజు (24), విశ్వతేజ (18) హబ్సిగూడ నుంచి ఉప్పల్ కు బైక్ పై వస్తూ ఏక్మీనార్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి యూటర్న్ తీసుకుంటుండగా కారు ఢీ కొట్టింది. ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా యశోదకు తరలించారు. చికిత్స పొందుతున్న ఇద్దరిలో విశ్వతేజ బుధవారం రాత్రి మృతి చెందాడు.ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పేదింటి పెళ్లికి ఎంపీ వంశీకృష్ణ సాయం

ధర్మపురి, ఆగష్టు 22 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దేవి లావణ్య కూతురుకు ఇటీవల వివాహం నిశ్చయమైంది.పేదకుటుంబమైన వారికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అండగా నిలిచారు. గురువారం కాంగ్రెస్ నాయకురాలు దేవి లావణ్య కూతురు వివాహానికి ఖర్చుల నిమిత్తం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పది వేల రూపాయల ఆర్థిక సహాయం పంపించగా ఇట్టి డబ్బులను కాంగ్రెస్ నాయకులు కాడే సూర్యనారాయణ వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమం లో దేవి జనార్ధన్,ఓరేం చిరంజీవి,కరాటే వేణు మాధవ్,బెక్కం జనార్ధన్, కాంసాని ఎల్లయ్య,సుమన్,రఫీ,శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

పేద బాలికలకు వి ఫర్ నీడి సంస్థ సాయం

శ్రీకాకుళం, ఆగస్టు 22 (నిఘా న్యూస్): శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం పూడి జగన్నాధపురం గ్రామానికి చెందిన తిమ్మల అప్పల స్వామి(36) కొంతకాలంగా అనారోగ్యం బారినపడి ప్రాణాలు కోల్పోయారు. నిరుపేద కుటుంబానికి చెందిన అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు వైశాలి(8) వినీత (6) ఉన్నారు. విషయం తెలుసుకున్న అమెరికాకు చెందిన వి.ఫర్.నీడి సంస్థ ఆ కుటుంబానికి ఇరవై వేల రూపాయిల ఆర్థిక సహాయం చేశారు.ఆ మొత్తాన్ని మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ వల్లెవలస సభ్యులు అందించారు. ఆ ఇద్దరు పిల్లల చదువుల విషయంలో ఏ అవసరం ఉన్నా మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న, ఎర్నాగుల అరవింద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అశ్వరావుపేటలో తెలుగు తల్లికి పాలాభిషేకం

తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ

అశ్వారావుపేట, ఆగస్టు 22 (నిఘా న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పిలుపుమేరకు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలి అంటూ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కు మెమోరాడం ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అశ్వారావుపేట మండల కేంద్రంలో రింగ్ రోడ్ సెంటర్ నందు బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలంటూ నినాదాలు చేసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ నందు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని వాళ్లు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని అన్నారు. రైతులకు ఆంక్షలులేని రెండు లక్షల రుణమాఫీ చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ ధర్నాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్వోకి ఆంక్షలు లేని రెండు లక్షల రుణ మాఫీ రైతులకు చేయాలని మెమొరడం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వీరంపల్లిలో వైద్య శిబిరం

- జాగ్రత్తలతోనే ఆరోగ్యాలు పదిలం
- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్

వికారాబాద్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): వర్షాకాలం కొనసాగుతుంది కావున ప్రజలందరూ ఆరోగ్య నియమావళిని పాటిస్తే అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ప్రజలకు భరోసా కల్పించారు. పర్యవేక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిధిలోని వీరంపల్లి గ్రామంలో ప్రజలు అస్వస్థతకు గురి కావడంతో వైద్య శిబిరం నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ పర్యటించి, ప్రజల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించారు. ఆరోగ్య శిబిరంలో 38 మందికి ప్రాథమిక వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. వారందరూ ఆరోగ్యంగానే ఉన్నారని పేర్కొన్నారు. 11 మంది రక్త నమూనాలను సేకరించి, వైద్య పరీక్షలకు పంపడం జరిగిందని వెల్లడించారు. ఇద్దరికీ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం నిమిత్తం తరలించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సదస్సు

వాల్ పోస్టర్ విడుదల చేసిన రాష్ట్ర చైర్మన్ జీలుకర రవికుమార్

బాలాపూర్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): బాలాపూర్ మండల పరిధిలోని కుర్మల్ గూడలో వాయిస్ అఫ్ ఇమ్మానుయేల్ ప్రార్థన మందిరము ఆవరణములో తెలంగాణ క్రిస్టియన్ జేఏసి రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అదే విధంగా సెప్టెంబర్ 26న హైదరాబాద్ నందు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో క్రిస్టియన్ జే ఏ సి రాష్ట్ర సదస్సు జరుగబోయే వాల్ పోస్టర్సను రాష్ట్ర చైర్మన్ జీలుకర రవికుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ బంగారి రమేష్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన క్రిస్టియన్ జే ఏ సి కి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ ఫలాలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా జే ఏ సి కన్వీనర్ సి హెచ్ జాన్, జిల్లా కోర్డినేటర్ ఎదురుగుట్ల ఆనందరావు, పాస్టర్ పౌలు, బ్రదర్ లింగస్వామి, బ్రదర్ ప్రేమ్ కుమార్, సిస్టర్ జయ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనిషి తాళ్లూరి బాబు

ఘనంగా నాలుగవ వర్ధంతి వేడుకలు

దోర్నకల్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక నాటి నుండి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మండలంలోని ప్రతి గ్రామానికి సంక్షేమ పథకాలు అభివృద్ధి అందించిన ప్రజా నాయకుడు తాళ్లూరి బాబు 4వ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని ఉయ్యాలవాడ క్రాస్ రోడ్ వద్ద బాబు విగ్రహానికి కుటుంబ సభ్యులు మండల కాంగ్రెస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించి పూలమాలలు వేశారు. తరువాత దోర్నకల్ మండల బాలికల పాఠశాలలో చాపల తండా ఉయ్యాలవాడ పాఠశాలలలో నోట్ బుక్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాళ్లూరి బాబు తనయుడు జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగాధర్ మాట్లాడుతూ ప్రజల పక్షాన 40 సంవత్సరాల పాటు దోర్నకల్ మండల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు గ్రామాలకు అభివృద్ధి రోడ్లు నిర్మించిన మహనీయుడు లేకపోవడం బాధగా ఉందని వారి ఆశయ సాధన కోసం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని నాలుగు సంవత్సరాల నుండి మా నుండి దూరమైన వారి జ్ఞాపకాలు మరవకుండా వారి ఆశయాలను నిర్వహిస్తున్నామని గంగాధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న వైస్ చైర్మన్ కోటిలింగం మండల కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమ, తాళ్లూరి రామయ్య. మాదా శ్రీనివాస్, శీలం శ్రీనివాస్ వరద రెడ్డి అనంతుల ఉపేందర్ సిపిఎం మండల నాయకులు బొమ్మన అశోక్ మంద రామారావు వంకాయలపాటి రామారావు పిట్టల సర్వేస్ దబ్బ శ్రీను నున్న రమణ చే రెడ్డి బిక్షంరెడ్డి, ములకలపల్లి మాజీ సర్పంచ్ జవాజ్ రాం ప్రసాద్ చాప్లా తండా సర్పంచ్ బానోతు పాండు నాయక్ తోడేళ్లగూడెం మాజీ ఎంపీటీసీ సుంకరి వెంకన్న గుగులోత్ లక్ష్మణ్ గుండాల భాస్కర్ మండల కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల సానుభూతి పరులు పాల్గొన్నారు.

అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.3.6 లక్షల చెక్కులను వారికి అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్.

-గోల్నాక, ఆగస్ట్ 22 (నిఘా న్యూస్):

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

దమ్మపేట, ఆగస్టు 22 (నిఘా న్యూస్): పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు దమ్మపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ నేత్రదానం రక్తదానం వంటి సేవా కార్యక్రమాలే కాకుండా తెలుగు సినిమా పరిశ్రమలో ఎంతోమందికి అన్నయ్యగా ఉంటూ ఓ రోల్ మోడల్ గా సినీరంగంలోకి రావాలి అనుకునే వారికి స్ఫూర్తిగా నిలిచిన డా.పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి అభిమానులుగా గర్వంగా ఉందని అన్నారు. అలానే ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలి అని కోరారు.ఈ వేడుకల్లో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రెహమాన్, జగన్, రేళ్ల సతీష్, వినోద్ మళ్ళా శ్రీను, గోపి శ్యామ్ పలువురు చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

మనోహరాబాద్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ఐటిసి కంపెనీ ప్రోత్బలంతో మండలంలోని వివిధ గ్రామాలలో నిరుపేదలైన వారికి ఆసరా చేకూరుతుందని భావించి ఒంటరి మహిళలకు నిత్యవసర సరుకులు, కుట్టు మిషన్లు ఐటిసి కంపెనీ వారు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు నత్తి మల్లేష్, బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ సతీష్, శ్యామ్ రావు, శేఖర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం బాధ్యతగా భావించాలి

ఏఎంసి డైరక్టర్ మహిపాల్

ధర్మపురి, ఆగష్టు 22 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామ పరిధిలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద అనే సంకల్పంతో మొక్కలు నాటారు. మానవాళికి ఆక్సిజన్ ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధర్మారం ఏఎంసీ డైరెక్టర్ గంధం మహిపాల్, మల్లాపూర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ క్రిష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ భూలక్ష్మి,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మెట్ పల్లి నరేష్,ప్రధాన కార్యదర్శి ఆసంపెల్లి నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం.. పెబ్బేరులో బిఆర్ఎస్ నాయకుల ధర్నా

పెబ్బేరు, ఆగస్టు 22 (నిఘా న్యూస్): రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాటపట్టింది. రేవంత్ సర్కార్ మెడలు వంచి ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పెబ్బేరు మండల పార్టీ శ్రేణులు తహసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేపట్టారు. పోలీసులు అడ్డు కుంటున్నప్పటికీ నిరసన కొనసాగించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. తదనంతరం తహసిల్దార్ కి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి, గోపి బాబు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు, పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, నాయకులు ఎద్దుల సాయినాథ్, వెంకటన్నగౌడ్, మేకల ఎల్లయ్య, విశ్వరూపం, సంతోష్, రాజశేఖర్, మజీద్, తదితర పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, ఆగష్టు 22 (నిఘా న్యూస్): కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నిలువునా మోసం చేస్తుందని అమలు కానీ హామీలను ప్రజలకు తెలిపి గద్దె నెక్కి రైతులను మోసం చేస్తున్నారని ఎమ్మెల్యే చింత ఆరోపించారు. గురువారం బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేటిఆర్ పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయాల నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు దశ దిశ లేదనీ హెద్ధవ చేశారు. రెండు లక్షల రైతు రుణమాఫీ ఎక్కడ అమలు కావడం లేదని అన్నారు. రాష్ట్ర మంత్రులు రైతు రుణమాఫీపై తల తోక లేని విధంగా మాట్లాడు తున్నారని అన్నారు. ప్రజలు అధికారం కల్పిస్తే అధికార దుర్వినియోగానికి పాల్పడటం దుర దృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ పై స్పష్టత లేదనీ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి 12,500 మంది రైతులకు రుణమాఫీ అందాల్సి ఉందని పేర్కొనటం విశేషమన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సాంకేతిక కారణాల వల్ల కొందరి రుణమాఫీ కాలేదని తెలుపు తున్నాన్నారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క 39 వేల కోట్లు రుణమాఫీ కి బదులు 7,500 కోట్లు రుణమాఫీ చేశామని తెలుపటం వారి పనితనం నిదర్శనన్నారు. రాష్ట్ర రైతుల రుణమాఫీ పూర్తి చేసే వరకు బి అర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఉపాధ్యక్షులు పట్నం మాణిక్యం మాజీ సిడిసి చెర్మేన్ కాసాల బుచ్చి రెడ్డి, మందుల వరలక్ష్మి మంజుశ్రీ, జైపాల్ రెడ్డి పెద్దగోళ్ళ అ%శీ%జానే జెడ్పీ టీ సి లు మనోహర్ గౌడ్ కొండల్ రెడ్డి యులు నాగరాజ్ గౌడ్ నర్సింలు శ్రవణ్ అర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన జంటలను ఆశీర్వదించిన ఎంపీ రఘురాంరెడ్డి

ఖమ్మం, ఆగస్టు 22 (నిఘా న్యూస్): ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం పలు వివాహ వేడుకలకు వెళ్లి నూతన జంటలను ఆశీర్వదించారు. కూసుమంచి మండలం కొత్తూరు కు చెందిన బజ్జూరి ఉపేందర్ రెడ్డి కుమారుడి వివాహం పాలేరులోని బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా ఎంపీ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మంలో కానూరి శ్రీనివాస్ కుమారుడి పెళ్లికి, తిరుమలాయపాలెం మండలం దమ్మాయి గూడెంలో కొప్పుల దేవయ్య కుమారుడి వివాహ వేడుకకు హాజరై కొత్త జంటలను దీవించారు. అలాగే పాతర్లపాడు లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ, కొప్పుల చంద్రశేఖర్, మట్ట గురవయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, సూర్యనారాయణ రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫోటోగ్రాఫర్ కు అభినందనలు

వరంగల్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): ఆంధ్ర ప్రదేశ్ లోని నాగార్జున విశ్వ విద్యాలయములో ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవము సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో గ్రఫి పోటీలలో 2024 సంవత్సరానికి ఫోటోగ్రఫీ విభాగములో తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొమురవెల్లి మల్లన్న జాతరలో పసుపు జాతర అనే అంశంపై తీసిన ఫోటోకు గాను మొదటి స్థానంలో నిలిచి ఉత్తమ ఫోటో గ్రాఫర్ గా అవార్డు అందుకున్న సందర్భంగా కాజిపేట్ లోని వారి స్వగృహంలో కలిసి పిల్లి అనిల్ కుమార్ గంగపుత్రకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ పిల్లి అనిల్ కుమార్ గంగపుత్ర రానున్న రోజులలో జాతీయ అంతర్జాతీయ ఫోటోగ్రఫి పోటీలలో పాల్గొని మరిన్ని అవార్డులు కైవసం చేసుకోవాలని అభిలశించారు.

ఓటర్లుగా పేరు నమోదు చేసుకోండి

- తప్పు ఒప్పుల సవరణకు సహకరించండి
- రాజకీయ పార్టీల నేతలతో మున్సిపల్ డిసి సమావేశం

అంబర్ పేట, ఆగస్ట్ 22 (నిఘా న్యూస్): ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్ లో భాగంగా 18 ఏండ్లు నిండిన కొత్త ఓటర్లను చేర్పించాలని, ఓటరు జాబితాలో ఉన్న తప్పొప్పుల సవరణకు సహకరించాలని జీహెచ్ఎంసీ అంబర్ పేట సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, ఎన్నికల అధికారి మారుతి దివాకర్ రాజకీయ పార్టీల నాయకులను కోరారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో స్పెషల్ సమ్మరి రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఎల్ ఓలు ప్రతి ఇంటికి తిరిగి చిరునామా మారిన వారి పేర్లను, చనిపోయిన వారి పేర్లను చుట్టుపక్కల ఉన్న వారితో మాట్లాడి ఓటరు జాబితాలో నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటారని చెప్పారు. అలాగే ఎవరైనా అడ్రస్ మారినా వారు ప్రస్తుతం ఉంటున్న చిరునామాలో ఓటరు నమోదు చేసుకోవచ్చన్నారు. పేర్లు తప్పుగా ఉన్నా అంటే లాజికల్ ఎర్రర్ ను కూడా సరి చేసుకోవచ్చని పేర్కొన్నారు. బస్తీలు, కాలనీల్లో నాయకుల దృష్టికి ఈ విషయాలు వస్తే తమకు చెబితే వాటిని ఓటరు జాబితాలో సరి చేస్తామని సూచించారు. రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ వో సుమిత్రతో పాటు అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కొండా మురళి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన ఉద్యమకారులు

వరంగల్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో కరీమాబాద్ ప్రాంతానికి చెందిన ఉద్యమకారులు గురువారం మాజి ఎమ్మెల్సీ కొండ మురళీధర్, నవీన్ రాజ్ కందువ కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఉద్యమకారులు కొండ రాజు, కొండ సుధాకర్, నీలం వినీత్, మల్కా సతీష్, కిషవనేని నటరాజ్, ప్రభు సాగర్, నాంపల్లి రజిత, వనం రమా, వావిలాల సతీష్, ఆమంచ సతీష్, ముఖ్య నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొండ మురళీధర్ మాట్లాడుతూ నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటాను అని పార్టీలో తగిన గుర్తింపు, అవకాశాలను కలిపిస్తాను అన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ కి చెందిన నాయకులను కార్యకర్తలను కాపాడుకుంటానని అందరికీ న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ సందీప్ కాంగ్రెస్ నాయకులు బత్తిని రంజిత్, కస్తూరి వంశీ, బండి భాస్కర్, పోతు తిరుపతి, రాపల్లి రజిత తదితర నాయకులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ లో చిరంజీవి జన్మదిన వేడుకలు

వరంగల్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): వరంగల్ జిల్లా హెడ్ క్వార్టర్లు పింఛన్పూర్ తిమ్మాపూర్ క్రాస్ సెంటర్లో మెగాస్టార్ చిరంజీవి 68వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమకొండ మండల అధ్యక్షులు ఎండి నజీర్ సీనియర్ ఫ్యాన్స్ నాయకులు సంపంగి నాగరాజు ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఈస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న విచ్చేసి కేక్ కట్ చేసి అనంతరం కేక్ పంచ్ పెట్టారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా రాంచరణ్ యువత జిల్లా అధ్యక్షులు బొక్క నిరంజన్ వరంగల్ టౌన్ చిరంజీవి అధ్యక్షులు ఎస్.కే.స్వామి రామ్ చరణ్ వరంగల్ టౌన్ అధ్యక్షులు కస్తూర్తి శివ సాయి ధరమ్ తేజ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్కూరి వంశీ పాల్గొన్న ఈ కార్యక్రమంలో స్థానిక మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ అభిమానులు సర్వ జార్జ్, సత్తి, రాజు బియాబాని, షోయబ్ ఎలీషా పండు, ఇమ్రాన్ తథితరులు పాల్గొన్నారు.

ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ పై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 22 (నిఘా న్యూస్): ఇంటింటి చెత్త సేకరణ, ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణ పై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు.గురువారం ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణపై డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి సర్కిల్ ఏ ఎమ్ ఓ హెచ్ డాక్టర్ లావణ్య, రామ్కీ సంస్థ, చర్లపల్లి కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్వచ్ఛ ఆటో వాలాల తో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల సంఖ్యను పెంచాలని ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ మెకానిజంను అన్ని విధాల ఆధునికరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని రామ్కీ సంస్థ ప్రతినిధులకు స్పష్టం చేశారు.రామ్కీ సంస్థ వాహనాల పెంపు ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ నిర్వహణపై వారం రోజుల వ్యవధిలో సమూలంగా మార్పులు జరగాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జిహెచ్ఎంసి అధికారులను రాంకీ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు నాయకులు కాసం మైపాల్ రెడ్డి, ఎంపల్లి పద్మారెడ్డి, బైరి నవీన్ గౌడ్, కుమారస్వామి, గంప కృష్ణ, ఎస్ ఏ రహీం, సారా అనిల్ ముదిరాజ్, సారా వినోద్, నవీన్, నరసింహ వంశరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లకు నిధులు విడుదల

- మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో ఎత్తిపోతల పథకాలకు పూర్వ వైభవం
- సాగు నీటి సమస్య పరిష్కారం అవడంతో రైతులు హర్షం

శ్రీకాకుళం, ఆగస్టు 22 (నిఘా న్యూస్): శ్రీకాకుళం జిల్లాలో వివిధ ఎత్తిపోతలు పథకాల ట్రాన్స్ఫార్మర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.79 లక్షల నిధులను విడుదల చేసింది. గత ప్రభుత్వ హయాంలో ట్రాన్స్ఫార్మర్లు దొంగలు అపహరించినా అధికారులు స్పందించక పోవడంతో ఐదేళ్ల పాటు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తక్షణమే ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఎత్తిపోతల పథకాలకు పూర్వ వైభవం తీసుకు రావాలనే లక్ష్యంతో సంబంధిత మంత్రి, అధికారులతో మాట్లాడారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.సాగు నీటి సమస్య పరిష్కారం అవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తెలుగుదేశం ప్రభుత్వం 2014-19 లో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలను గత వైసీపీ ప్రభుత్వం పాలకులు నిర్లక్ష్యం చేయడమే కాక వారి స్థానిక విధ్వంస నాయకులు 2019-24 మధ్య కాలంలో ఎత్తిపోతల పథకాల ట్రాన్స్ ఫార్మర్లు,వాటి ఉపకరణాలు దొంగలించుకు పోయారు. దాని ద్వారా చాలా మంది రైతులకు నీరు లేక గత ఐదేళ్లలో గత పాలకులు ఒక్కటంటే ఒక్క ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని అందించలేక పోయారు. అధికారం చేతపట్టి కేవలం 3 నెలలు గడవక ముందే అభివృద్ధి పట్ల ఉన్న పట్టుదల, రైతులపట్ల తనకున్న అభిమానంతో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఎత్తిపోతల పథకాలు విద్యుత్ సరఫరాకు అవసరమైన 79 లక్షల రూపాయల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదల చేయించారు. దీనితో విద్యుత్ సరఫరా లేక ఆగిపోయిన ఎత్తిపోతల పథకాలు ఈ ఏడాది అందుబాటులోకి తెచ్చి రైతులందరికీ సాగునీరందించడం జరుగుతుందని తెలిపారు.

కొండాపూర్‌లో అంతర్జాతీయ సెక్స్ రాకెట్ గుట్టురట్టు

శేరిలింగంపల్లి ఆగస్టు 22 (నిఘా న్యూస్)
సర్వీసెస్ అపాయింట్మెంట్ అద్దెకు తీసుకున్న ఓ వ్యక్తి కొందరు విదేశీయులతో అందులోనే సెక్స్ రాకెట్ ని నడిపిస్తుండగా పక్కా సమాచారంతో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసుల గచ్చిబౌలి పోలీసులతో కలిసి దాడులు చేసి అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన శివకుమార్ అనే వ్యక్తి కొండాపూర్ ప్రొఫెసర్ కాలనీలో సర్వీస్ అపాయింట్మెంట్ పేరుతో ఓ భవనాన్ని అద్దెకు తీసుకున్నాడు. ఆయా దేశాల నుండి వచ్చే ఢిల్లీ బొంబాయి బెంగళూరు హైదరాబాద్ లలో ఉంటున్న విదేశీ అమ్మాయిలతో కనెక్ట్ అయి వారికి ఇతర సౌకర్యాలతో మంచి వసతి కల్పించి లోకాంటో వెబ్ సైట్ లో వారి ప్రొఫైల్ లను ఉంచి వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. వీరిలో కెన్యాకు చెందిన 14 మంది ఉగాండాకు చెందిన ఇద్దరు టాన్జానియాకు చెందిన ఒకరిని ఆయా నగరాల నుండి కొండాపూర్ కు

తీసుకువచ్చి విటువులకు సమాచారం ఇచ్చి వారితో వ్యభిచారం నిర్వహిస్తున్నారు. దీనిపై పక్కా సమాచారంతో నిఘా పెట్టిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసులు మొత్తం 17 మంది అమ్మాయిలకు అరెస్ట్ చేశారు. ఆర్గనైజర్ శివకుమార్ తో పాటు ఇద్దరు కస్టమర్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి నాలుగు మొబైల్ ఫోన్లో 20వేల నగదు 14 కాండంలో హుక్కా పార్ట్స్ 25 హెచ్ఐవి కిట్లు మూడు సెక్స్ టైలు ఒక లెనోవో లాప్టాప్ ట్యాబ్ స్వాధీనం చేసుకున్నారు నిర్వాహకుడు శివకుమార్ ను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. పట్టుబడ్డ అమ్మాయిలను కోర్టు ద్వారా సేఫ్ హోమ్ కు పంపినట్లు తెలిపారు.

వ్యభిచార గృహ నిర్వాహకుడు శివకుమార్

దళిత జాతికి న్యాయం చేయండి

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును అమలు చేయండి

మంత్రులు ఎమ్మెల్యేలను కలిసిన మందకృష్ణ

పటాన్ చెరు ఆగస్టు 22 (నిఘా న్యూస్)
ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో అమలు చేయాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాదులో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ లతో పాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, తదితరులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వర్గీకరణ అంశం అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో వర్గీకరణ విధానాన్ని అమలు చేస్తే దళిత జాతికి పూర్తి న్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన స్కూల్ అసిస్టెంట్ సస్పెండ్

బాలికల పట్ల అనుచితంగా వ్యవహరించే వారిపై క్రిమినల్ కేసులు తప్పవు

తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి

కోరుకొండ ఆగస్టు 22 (నిఘా న్యూస్)
ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు పాల్పడడం బాలికల లైంగిక వేధింపులు, అసభ్యంగా ప్రవర్తించడం అమాయక బాలికల పట్ల అసభ్యకరమైన చర్యలను కొనసాగించడంపై విచారణ అనంతరం నిడదవోలు మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ , కాటా కోటేశ్వరం స్కూల్ అసిస్టెంట్ డి.నాగమణిరాజు ను విధులను సస్పెండ్ చేస్తూ జిల్లా పాఠశాల విద్యాధికారి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మహిళల పట్ల , బాలికల పట్ల అనైతికంగా ప్రవర్తించే వారి విషయంలో ఉపేక్షించేప్రసక్తేలేదని, అటువంటి వారిపై క్రమశిక్షణ చర్యలతో పాటు క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రశాంతి హెచ్చరించారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి ఆధ్వర్యంలో ఆగష్టు 13 న నిడదవోలు మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ , కాటా కోటేశ్వరం స్కూల్ అసిస్టెంట్ డి.నాగమణిరాజు ప్రవర్తనపై సమగ్ర విచారణ చేపట్టడం జరిగిందన్నారు. విచారణ సందర్భంలో బాలికలపై , విద్యార్థుల సమక్షంలో వేధింపు ఘటనలు, అసభ్య పదజాలం ప్రయోగించడం నిజమని ప్రాథమిక విచారణలో భాగంగా గుర్తించడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా తూర్పు గోదావరి జిల్లా పాఠశాల విద్యాధికారి సమగ్ర నివేదికను పరిశీలించి సదరు ఉపాధ్యాయుడిని తక్షణం విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఆగష్టు 19 న ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.
మహిళలు బాలికల భద్రత పట్ల అంకితభావం కలిగి ఉండాలని ఉపాధ్యాయ వృత్తికి మరింత గౌరవం తెచ్చే విధంగా ప్రవర్తన ఉండాలని పేర్కొన్నారు. పిల్లల మనోభావాలను కించ పరిచే విధంగా ఎవ్వరూ ప్రవర్తించ రాదని కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు. అటువంటి ఘటనలకు పాల్పడిన వారిపై శాఖ పరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్, అట్రాసిటీ కేసులు నమోదు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

ఆర్డిఓకు చిట్టోజిపల్లి రైతుల ఫిర్యాదు

వివాదాస్పదంగా 266/1 సర్వే నంబర్ లో 755 ఎకరాల భూమి
ప్రభుత్వం ఇచ్చిన పట్టాలతో సాగు చేసుకుంటున్నాం
ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చేతుల్లోకి పోనివ్వద్దు
20 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రైతులు
అన్యక్రాంతం కాకుండా భూములను కాపాడి రైతులకు పంచాలి

తూప్రాన్, ఆగస్టు 22 (నిఘా న్యూస్):
మెదక్ జిల్లా తూప్రాన్ రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డిఓ. జయచంద్ర రెడ్డికి చేగుంట మండలంలోని చిట్టోజిపల్లి గ్రామనికి చెందిన 150 మంది రైతులు వారికి జరుగుతున్న అన్యాయంపై వినతి పత్రాన్ని అందజేసినారు. ఈ సందర్భంగా సిపిఎం. నాయకుడు మల్లేష్ మాట్లాడుతూ చేగుంట మండలంలోని చిట్టోజిపల్లి గ్రామం నుండి 150 మందికి పైగా రైతులు మా భూములను కాపాడాలని 20 కిలోమీటర్ల నుండి పాదయాత్ర చేస్తూ తూప్రాన్ ఆర్డీవో కార్యాలయం వరకు రావడం జరిగింది. వారు ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా చిట్టోజిపల్లి గ్రామంలోని 266/1 సర్వే నంబర్ లో 755 ఎకరాల భూమి ఉంది ఈ భూమిని గతంలో సీలింగ్ ద్వారా గ్రామంలోని రైతులకు పట్టా సర్టిఫికెట్ తీస్తే వారు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. తర్వాత 2004లో భూదాన్ ద్వారా సర్టిఫికెట్ ఇస్తే వారు సాగు చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా కొంతమంది దొరలు వచ్చి ఈ భూమి మాదంటూ కోర్టులో కేసు వేయడం ద్వారా కోర్టు స్టెతస్కో ఇవ్వడం జరిగింది, దాని తర్వాత రైతులను భూమి వరకు పోనివ్వడం లేదు కొంతమంది పక్క గ్రామ నాయకులు దొరలతో కుమ్మక్కై వెంకటేశ్వర దేవాలయ ట్రస్ట్ పేరిట ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని కుట్రలు పన్నారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా చిట్టోజీపల్లి నుండి తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం వరకు 150 మంది రైతులు పాదయాత్ర ద్వారా వచ్చిఆర్ డి ఓ. జయ చంద్రారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ భూమిని గతంలో రైతులకు సీలింగ్ ద్వారా పట్టాలు ఇవ్వడం జరిగిందని, మీరు దీనిపై దృష్టి సారించి అక్రమార్కుల చేతుల్లోకి చేరకుండా కాపాడాలని,లేదా రెవెన్యూ స్వాధీనంలోకి తీసుకుని పేద ప్రజలకు పంచాలని తూప్రాన్ ఆర్డీవోను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బొప్పని పద్మ, జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, జిల్లా అధ్యక్షులు దేవయ్య, భూ పోరాట కమిటీ కన్వీనర్ కోటగిరి మల్లేష్, నాయకులు శ్రీనివాస్ ఏ. రాజు పరశు రాములు ఎల్లం స్వామి రైతులు పాల్గొన్నారు.

డెంగ్యూ జ్వరంపై ఇంటింటి సర్వే

సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబ యాదవ్

హైదరాబాద్ ఆగస్టు 22 (నిఘా న్యూస్)
వైద్య సిబ్బంది ఇంటింటికి పర్యటించి డెంగ్యూ జ్వర సర్వే నిర్వహించాలని, డెంగ్యూ జ్వరం లక్షణాలు ఉన్నవారికి నాణ్యమైన వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలని సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ వైద్య సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బందికి ప్రజలు సైతం సహకరించాలని కోరారు. కింగ్ కోటి క్లస్టర్ పరిధిలోని సుల్తాన్ బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లతో ఆసుపత్రి వైద్య సిబ్బందితో, ఇస్మియా బజార్ ఆరోగ్య సిబ్బందితో సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు బరువు తక్కువ ఉన్న చిన్నారులకు గుర్తించి, గుర్తించిన చిన్నారులకు ప్రభుత్వ ఆసుపత్రులకు తర లించి, డాక్టర్లకు సంప్రదించి వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలని వెల్లడించారు. అంగన్వాడీ టీచర్లతో సమన్వయంగా ఉండాలని అన్నారు. ప్రతి వారం ఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతు ందని వివరించారు. వారం రోజుల్లో ప్రజలకు అందించిన వైద్య సేవల వివరాలతో, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల వివరాలతో సమీక్షా సమావేశంలో పాల్గొనాలని సూచించారు.

ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్‌పై పోలీసులకు ఫిర్యాదు

బోగస్ అసోసియేషన్ అంటున్న ముస్లిం వెల్ఫేర్ ప్రధాన కార్యదర్శి హాది షహరి

తాండూరు ఆగస్టు 22 (నిఘా న్యూస్)
తాండూరు పట్టణ కేంద్రంలో ఫేక్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేయడంపై నిజమైన ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ కుర్షిద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి హాది షహరి మండిపడ్డారు. తాండూరు పట్టణ కేంద్రంలోని ఉర్దూ ఘర్ మాజీ చైర్మన్ అబ్దుల్ రజాక్ నివాసంలో ముస్లిం వెల్ఫేర్ కమిటీ అసోసియేషన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ 1997వ సంవత్సరంలో 30 మంది కమిటీతో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికీ ఈ ముస్లిం వెల్ఫేర్ కమిటీ అసోసియేషన్ కొనసాగుతుందని వెల్లడించారు. ఈ క్రమంలో కొందరు వారి స్వార్థం కోసం కొనసాగుతున్న ముస్లిం వెల్ఫేర్ కమిటీ రిజిస్ట్రేషన్ నంబర్ పైన ఫేక్ ముస్లిం వెల్ఫేర్ రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. ఈ విధంగా చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. నిజమైన ముస్లిం వెల్ఫేర్ కమిటీ నియామక పత్రాలను విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ముజాహిద్, అబ్దుల్ అలీమ్ షల్లు, కోశాధికారి సత్తార్ ముజాహిద్, శోకత్ పటేల్, అబ్దుల్ రహీం, అబ్దుల్ రషీద్, జిలాని, నిజమైన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హబ్సిగూడలో రహదారి ఆక్రమణల తొలగింపు

హెచ్ఎండిఎ లేఔట్ లో అక్రమ షెడ్ల కూల్చివేత

హబ్సిగూడ ఆగస్టు 22(నిఘా న్యూస్)
ఉప్పల్ రింగ్ రోడ్ నుండి హబ్సిగూడ వరకు రోడ్డు ఆక్రమణలను గురువారం ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు,సిబ్బంది తొలగించారు. ఉప్పల్ రింగ్ రోడ్ హబ్సిగూడ రహదారిపై వ్యాపారులు రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో వాహనదారులను ఇబ్బందులకు గురవుతూ తరచూ ట్రాఫిక్ జామ్ లు అవుతున్నాయి. అలాగే ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ లో ప్లాట్ నెంబర్ 1416, ప్లాట్ నెంబర్ 940 లలో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ అనుమతులు లేకుండా హెచ్ఎంటి లేఔట్ లో ఇలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని పేర్కొన్నారు. హెచ్ఎండిఏ లేఔట్ లో అక్రమ నిర్మాణాలు రాకుండా అవసరమైన చర్యలు

చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసీబీ వెంకటరమణ, సూపర్వైజర్ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

పాప పరిహార పూజల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

యాదగిరిగుట్ట ఆగస్టు 22 (నిఘా న్యూస్)
ఆగస్టు15 లోగా రైతులందరికి రుణ మాఫీ చేస్తా అని రేవంత్ రెడ్డి యాదాద్రి స్వామి మీద ఒట్టేసి రైతులను దగా చేశారని తెలంగాణ ప్రజలకు ఎలాంటి కీడు జరగొద్దని కోరుతూ యాదాద్రి లోని తూర్పు రాజ గోపురం వద్ద మాజీ మంత్రి హరీష్ రావు పాప పరిహార పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చేసిన పాపం తెలంగాణ ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు చేశారు. సహచర ఎంఎల్ఏ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

మహిళల మానసిక సమస్యలకు చేయూత

శిక్షణను ప్రారంభించిన ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి

అంబర్ పేట ఆగస్టు 22 (నిఘా న్యూస్)
మానసిక, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు సయోధ్య మైత్రీ ప్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ చేయూతనం దిస్తున్నదని ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి తెలిపారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్(హెచ్సీఎస్సీ), ఉస్మానియా యూనివర్శిటీలోని సైకాలజీ విభాగం సహకారంతో సయోధ్య హెూమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ ఆధ్వర్యంలో బాగ్ అంబర్ పేట్ అంబేద్కర్ నగర్ కమ్యూనిటీహాల్లో మిత్ర మానసిక వ్యాధుల గుర్తింపు, శిక్షణ, సిఫార్సు, అవగాహన కార్యక్రమాన్ని డీసీపీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా

డుతూ ఇది సయోధ్య మిత్ర చేపట్టిన చాలా మంచి కార్యక్ర మమని పేర్కొన్నారు. ఈ శిక్షణలోమహిళలు, యువతులలో మానసిక ఆరోగ్య సమస్యల ముందస్తు సంకేతాలను గుర్తించడానికి అంబర్ పేట నుండి పోలీసు కానిస్టేబుళ్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితర 100 మంది ఫ్రంట్ లైన్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ పొందిన వారు తర్వాత మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలను సయోధ్య మైత్రీ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లోని సైకాలజిస్టు, శిక్షణ పొందిన ఫ్యామిలీ కౌన్సిలర్ల ప్యానెల్ కు రిఫర్ చేస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఫ్యానెల్ వారికి సరైన అవగాహన, చికిత్స వైపు మార్గనిర్దేశం చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో హెచ్సీఎస్సీ సెక్రటరీ జనరల్ సి.శేఖర్ రెడ్డి,ఓయూ సైకాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ స్వాతి, హెచ్సీఎస్ సీ జాయింట్ సెక్రటరీ గీత గోటి, కార్యదర్శి ప్రశాంత్, సయోధ్య ప్రధాన కార్యదర్శి మృదుల వేములపాటి, ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతితో పాటు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, పోలీసు కానిస్టేబుళ్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు ఫ్యామిలీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com